సమాజ మేధో కేంద్రాలు.. నాగరికతకు చిహ్నాలు

ఏప్రిల్ 8 తరువాయి..

స్వాతంత్ర్యానంతర విద్యా విధానం

పీఐఈ డీఎస్సీ ప్రత్యేకం

విశ్వవిద్యాలయాల విద్యా కమిషన్ (1948-49)

- స్వాతంత్ర్యానంతరం మొదటిసారి 1948లో మన దేశానికి అవసరమైన విశ్వవిద్యాలయాల విద్యను మెరుగుపరచడానికి, ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించే సూచనలను ఇవ్వడానికి CABE ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి కమిషన్
- ఈ కమిషన్‌లోని ముఖ్య సభ్యులు జాకీర్ హుస్సేన్, మొదలియార్
- ఈ కమిషన్ మొదటి సమావేశం 1948, డిసెంబర్ 8న భారత ప్రభుత్వ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆధ్వర్యంలో జరిగింది. ఈయన గుర్తుగా జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయం హైదరాబాద్‌లో స్థాపించారు.
- 1937-47 దశాబ్ద కాలాన్ని decade of provincial autonomy
- ఈ కమిషన్‌ను ఏర్పరిచే నాటికి భారతదేశంలో విశ్వవిద్యాలయాలు
- 1857 – కలకత్తా, బొంబాయి, మద్రాస్
- 1882– పంజాబ్ యూనివర్సిటీ
- 1916– బెనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ)
- పండిట్ మదన్‌మోహన్ మాలవీయ కృషితో బీహెచ్‌యూ ఏర్పాటు చేశారు.
- 1918లో ఉస్మానియా యూనివర్సిటీ, 1920లో అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ ఏర్పాటు
- 1815లో మహ్మద్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలగా ప్రారంభం కాగా 1920 నుంచి అలీఘర్ ముస్లిం యూనివర్సిటీగా పిలుస్తున్నారు.
- 1922– ఢిల్లీ యూనివర్సిటీ
- 1923– నాగపూర్ యూనివర్సిటీ
- 1926– ఆంధ్రా యూనివర్సిటీ
- 1927– ఆగ్రా యూనివర్సిటీ
- 1929– అన్నామలై యూనివర్సిటీ
- విశ్వవిద్యాలయాలు మన సంస్కృతికి, నాగరికతకు చిహ్నాలు
- విశ్వ విద్యాలయాలు సమాజ మేధో కేంద్రాలు
- ఉపాధ్యాయులు మూడు స్థాయిలు. అవి.. ప్రొఫెసర్, రీడర్, లెక్చరర్
- ప్రతిభ ఆధారంగా ప్రమోషన్స్
- మాతృభాషలో బోధన
- పరిశోధనలు చేసేవారికి ఆర్థిక సాయం
- యూనివర్సిటీ ప్రమాణాలు బాగుండాలంటే మాధ్యమిక విద్యా ప్రమాణాలు బాగుండాలి
- మహిళలు దేశ అభివృద్ధిలో సగ భాగం. అందు వల్ల అధికంగా మహిళా కళాశాలల ఏర్పాటు
- ఉన్నత విద్యలో నైతిక బోధన
- యూనివర్సిటీ విద్య ఉమ్మడి జాబితా, యూజీసీ ఏర్పాటు చేయాలి
- 1953లో వీరి సిఫారసుతో యూజీసీ స్థాపన, 1956లో పార్లమెంటు చట్టం ద్వారా గుర్తింపు.
- పీజీ, పీహెచ్‌డీ కోర్సులో విద్యార్థులను అఖిల భారత ప్రాతిపదికన చేర్చుకోవాలి.
- యూనివర్సిటీలో చేరే విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.
- వ్యవసాయ విద్యకు ప్రాధాన్యత, గ్రామీణ విశ్వ విద్యాలయాలు
- యూనివర్సిటీ స్థాయిలో పని దినాలు– 180 రోజులు (పరీక్షలు మినహా)
- ఇవి 3-టర్మ్స్‌గా ఉండాలి. ఒక్కొక్క టర్మ్ 11 వారాలు ఉండాలి.
- ట్యుటోరియల్ క్లాసెస్ నిర్వహించాలి. ఇవి గ్రంథాలయాలు నిర్వహిస్తే బాగుంటుంది.
- 1:6 నిష్పత్తిలో విద్యార్థులు ఉండాలి
- బెనారస్ హిందూ యూనివర్సిటీ, అలీఘర్ ముస్లిం, ఢిల్లీ మొదలైన యూనివర్సిటీల్లోని సమస్యలను మనమే పరిష్కరించుకోవాలి.

మూల్యాంకనం

- ఆబ్జెక్టివ్ ప్రశ్నలు విద్యార్థులపై ఎక్కువ ఒత్తిడి తెస్తుంది.
- దీని కోసం సాంకేతిక సహాయాన్ని వినియోగించుకోవాలి.
- 70 శాతానికి పైగా మార్కులు వస్తే మొదటి ర్యాంకు
- 55 శాతం నుంచి 69 శాతం పై మార్కులు రెండో ర్యాంకు
- 40 శాతం పై మార్కులు మూడో ర్యాంకు
- గ్రేస్ మార్కుల విధానం రద్దు (పరీక్ష రాయ కుండా పాస్ అవ్వడం)
- పీజీ కోర్సుకు మినహా మిగిలిన వాటికి Viva కోర్సు అవసరం లేదు.

యూనివర్సిటీ పరిపాలన యంత్రాంగం

1. **చాన్స్‌లర్ (గవర్నర్):** వీరికి కింది సిబ్బందిని నియమించే అధికారం ఉంటుంది.
- వైస్ చాన్స్‌లర్, సెనెట్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్, అకడమిక్ కౌన్సిలర్, స్టాఫ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్, ఫైనాన్స్ కమిటీ, సెలక్షన్ కమిటీ

వృత్తి విద్యా కోర్సులు ఐదు భాగాలు

- వాణిజ్యం, ఇంజినీరింగ్, న్యాయశాస్త్రం, వ్యవసాయం, వైద్యం
- ప్రాథమిక విద్య– 1-10 వరకు
- మాధ్యమిక విద్య– ఇంటర్
- ఉన్నత విద్య– డిగ్రీ
- సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రకారం మాధ్యమిక విద్య బాగుంటే విశ్వవిద్యాలయాల విద్య బాగుంటుంది.

మాధ్యమిక విద్యా కమిషన్ (1950-53)

- మన విద్యా యంత్రాంగంలో మాధ్యమిక విద్య బలహీనంగా ఉంది, దీన్ని సంస్కరించడం ఆవశ్యకం అని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ సిఫారసు చేయడంతో లక్ష్మణస్వామి మొదలియార్ మద్రాస్ యూనివర్సిటీ వీసీ అధ్యక్షుడిగా CABE ఏర్పాటు చేసిన రెండో కమిషన్.
- 1952, సెప్టెంబర్ 23న ఈ కమిషన్ నియమించగా 1954, ఆగస్టు 27న నివేదికను సమర్పించారు.
- మాధ్యమిక విద్యపై సమాచారం కోసం వీరు TOUR పర్యటన పద్ధతి, ప్రశ్నావళి పద్ధతులను వినియోగించారు.
- ప్రాథమిక విద్యను, విశ్వవిద్యాలయాల విద్యను అనుసంధానపరిచే మాధ్యమిక విద్య.
- సాటి మనిషితో హుందాతో కలిసి జీవించడానికి తగిన లక్షణాలను అలవాటు చేయని విద్య విద్యే కాదు.
- పుస్తక జ్ఞానం కంటే వృత్తి విద్యల్లో విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి.
- విద్యా విధానం 5+3+4+3 గా ఉండాలి.
- 5– 1-5 తరగతులు– Jr. Basic
- 3-6-8 తరగతులు– Sr.Basic/Jr.Secondary
- 4– 9-12 తరగతులు– హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్
- 3– డిగ్రీ విద్య
- హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ – 7 గ్రూప్స్. భాష, సైన్స్, సాంఘికశాస్త్రం, క్రాఫ్ట్ (చేతి పనులు) మొదలైన ప్రధాన సబ్జెక్టులతో పాటు వీరు కింది 7 గ్రూప్స్‌ను ప్రతిపాదించారు.
- మానవీయ శాస్త్రం, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విద్య, వాణిజ్య విద్య, వ్యవసాయం, లలిత కళలు, గృహ శాస్త్రం. ఈ ఏడు గ్రూప్స్ నుంచి తప్పనిసరిగా 3 గ్రూప్స్ ఎంపిక చేసుకోవాలి.
- మొదలియార్ దృష్ట్యా మాధ్యమిక విద్య అంటే 11 నుంచి 17 సం.ల వయస్సు గలవారికి అందించే 7 సం.ల విద్య.
- HSE స్థాయిలో బహుళార్థ సాధక పాఠశాలలు ఉండాలి.
- సాంకేతిక విద్య కోసం పరిశ్రమలపై సాంకేతిక విద్య పన్ను విధించాలి.
- తగిన కోర్సులను ఎంపిక చేసుకోవడానికి మార్గదర్శక కేంద్రాలు ఉండాలి.
- విద్యను వృత్తిపరం చేయాలి
- ఆధునిక, శాస్త్రీయ, ప్రాజెక్ట్, యాక్టివిటీ (కృత్యాధార), విరామ సమయ సద్వినియోగం వంటి పద్ధతులతో బోధించాలి.
- బాలికలకు గృహశాస్త్రం సదుపాయం ఉండాలి.
- HCE వరకు మాతృభాష, కేంద్ర ఉద్యోగాల కోసం హిందీ తప్పనిసరి సబ్జెక్టు.
- నాయకత్వ లక్షణాల కోసం NCC, SCOUT, Jr.Redcross వంటి కార్యక్రమాలు ఉంటాయి.
- పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు, స్కూల్ ఆఫ్ మెడికల్ సర్వీస్ ఉండాలి.
- జాతీయ స్థాయిలో వ్యాయామ విద్య శిక్షణా సంస్థలు ఉండాలి.
- కంపార్ట్‌మెంటల్ పరీక్షలు ఉండాలి.
- ఒక సబ్జెక్టుకు ఒకటి కంటే ఎక్కువ పాఠ్యపుస్తకాలు ఉండాలి.
- పాఠశాలల్లో గ్రంథాలయాలు, శిక్షణ పొందిన లైబ్రేరియన్, గ్రంథాలయాలు, మేధావి ప్రయోగశాలలు ఉండాలి
- మెట్రిక్ ఆపై అర్హత కలవారిని 2 సం.లు, డిగ్రీ అర్హత కలవారికి సం. ఉపాధ్యాయ శిక్షణ.
- మెట్రిక్– 2 సం.లు DED
- డిగ్రీ– 1 సం. BED
- శిక్షణ సమయంలో టీచింగ్ ప్రాక్టీస్, వర్క్‌షాప్ నిమిత్తం ఫీజు ఉండాలి.
- ఉపాధ్యాయ నియామకాలు దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉండాలి.
- సర్వీసులోని 'ఉపాధ్యాయులకు ట్రిపుల్ బెనిఫిట్ స్కీమ్' అంటే ప్రమోషన్, పెన్షన్, హెల్త్ ఇన్సూరెన్స్ (బీమా సౌకర్యం)
- వీరి పిల్లలకు ఉచిత విద్య, హోదా పెంపునకు సన్మానాలు ఉండాలి.
- పదవీ విరమణ– 60 స.లు
- ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు బోధన చేయకూడదు.

మహిళా విద్యపై జాతీయ స్థాయి కమిటీ (1957-59)

- 1958లో ఈ కమిటీకి అధ్యక్షురాలిగా దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ను నియమించారు.
- 1981లో 14 సం.లోపు బాలికలను పాఠశాలల్లో నమోదుకు కృషి చేయడం
- స్త్రీ విద్య ఆవశ్యకతపై డాక్యుమెంటేషన్ రూపొందించారు.
- అందుబాటులో పాఠశాల, వసతులు
- మహిళా వయోజన విద్య
- కో ఎడ్యుకేషన్‌లో బాలబాలికల నమోదులోని వ్యత్యాసం క్రమంగా తగ్గించాలి.
- బాలికల విద్య నిర్లక్ష్యానికి 65శాతం ఆర్థిక కారణాలు అయితే 25 నుంచి 35 శాతం తల్లిదండ్రుల్లో నిర్లిప్తత. దీన్ని అధిగమించడానికి నిర్బంధ విద్యా చట్టాలను అమలుపరచాలి.
- పంచవర్ష ప్రణాళికల్లో మహిళా విద్యకు కేటాయింపులు
- జాతీయ, రాష్ట్ర స్థాయిలో మహిళా విద్యా మండలిని స్థాపించారు.

హన్స్ మెహతా కమిటీ -1962

- జాతీయ మహిళా విద్యా మండలి స్త్రీ విద్య అభివృద్ధికి సూచనల కోసం ఈ కమిటీని నియమించగా వీరు విద్యలో అంటే సెకండరీ స్థాయి విద్యలో చేతి వృత్తులు, వృత్తి విద్యా కోర్సులు, లైంగిక విద్యను ప్రవేశపెట్టాలి. పాఠ్యపుస్తకాల కమిటీలో మహిళల భాగస్వామ్యం ఉండాలి.

భక్తవత్సల కమిటీ-1963

- జాతీయ మహిళా విద్యా మండలి గ్రామీణ ప్రాంతాల్లో విద్యపట్ల ప్రజల మద్దతు లేకపోవడానికి గల కారణాలపై ఈ కమిటీని నియమించగా గ్రామీణ మహిళలు చదువుకొని స్కూల్ మదర్‌గా పని చేయడానికి ప్రోత్సాహకాలు ఉండాలి.

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

ప్రాక్టీస్ బిట్స్

1. స్వాతంత్ర్యానంతరం విశ్వవిద్యాలయ విద్యను పునర్నిర్మించడానికి ఏర్పాటు చేసిన మొదటి కమిషన్?
   1. మొదలియార్ కమిషన్
   2. రాధాకృష్ణన్ కమిషన్
   3. హంటర్ కమిషన్
   4. కొఠారీ కమిషన్
2. మాధ్యమిక విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన సంవత్సరం?
   1. 1953 2. 1986
   3. 1921 4. 1931
3. మాధ్యమిక విద్యా కమిషన్ సూచించిన మాధ్యమిక విద్యా లక్ష్యం?
   1. వృత్తి సామర్థ్యం మెరుగుపరచుట
   2. మూర్తిమత్వ అభివృద్ధి
   3. పౌరసత్వ శిక్షణ
   4. పైవన్నీ
4. సెకండరీ విద్యా కమిషన్‌గా పిలివబడేది?
   1. మొదలియార్ కమిషన్
   2. రాధాకృష్ణన్ కమిషన్
   3. రామ్మూర్తి కమిషన్
   4. మాల్కం ఆది శేషయ్య కమిటీ
5. ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థాపించిన సంవత్సరం?
   1. 1918 2. 1818
   3. 1928 4. 1978

సమాధానాలు

1. 2 2. 1 3. 3 4. 1 5. 1

ఎంసీఈఎంఈలో....

సికింద్రాబాద్‌లోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ (ఎంసీఈఎంఈ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ల్యాబొరేటరీ అటెండెంట్, జూనియర్ ల్యాబొరేటరీ అసిస్టెంట్, లైబ్రరీ అసిస్టెంట్, లైబ్రరీ అటెండెంట్
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- **పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్:** https://www.mes.gov.in

ఐఈఎస్/ఐఎస్ఎస్-2024

ఎకనామిక్స్/స్టాటిస్టికల్ సర్వీసుల్లో కింది పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 48
- **పోస్టులు:** ఇండియన్ ఎకనామిక్ సర్వీస్, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్
- **ఎంపిక:** ఇండియన్ ఎకనామిక్ సర్వీస్/ ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ ఎగ్జామినేషన్-2024 ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

ఐఐటీలో...

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, డీఎస్సీ ప్రత్యేకం సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

జాతీయ ఖనిజ విధానాన్ని ప్రకటించిన సంవత్సరం?

1. కింది వాటిలో సరికాని జతలను తెలపండి?
   ఎ) గడ్డకట్టిన మహాసముద్రం దక్షిణ ధ్రువంలో ఉంది
   బి) మంచుతో నిండిన ప్రదేశం అంటార్కిటిక్ మంచు కవచం
   సి) అక్షాంశాలు, రేఖాంశాలు – ఊహారేఖలు
   డి) అంతర్జాతీయ దిన రేఖ – ఒక అక్షాంశం
   ఇ) భూమధ్యరేఖకు దక్షిణ భాగం – అధిక నేల భాగం
   1) బి, సి, డి, ఇ 2) ఎ, సి, డి, ఇ
   3) ఎ, డి, ఇ 4) బి, డి, ఇ
2. భూమికి కచ్చితమైన నమూనా ఏది?
   1) గ్లోబ్ 2) ప్రపంచ పటం
   3) అట్లాస్ 4) బంతి
3. భూమి నీలంగా ఉండటానికి గల కారణం?
   1) కాంతి వివర్తనం
   2) కాంతి పరావర్తనం
   3) భూమిపై అధికంగా జలభాగాలు ఉండటం
   4) ఆకాశం నీలంగా ఉండటం
4. భూమధ్యరేఖ 13 దేశాల గుండా ప్రయాణిస్తుంది. ఈ 13 దేశాలు ఏ ఖండాలకు సంబంధించినవి?
   1) ఆఫ్రికా, యూరప్, ఆసియా
   2) ఉత్తర అమెరికా, ఆఫ్రికా, ఆసియా
   3) దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా
   4) ఆఫ్రికా, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా
5. తెలంగాణ పీఠభూమి ఏ వైపునకు వాలి ఉంది?
   1) పశ్చిమ వైపునకు
   2) తూర్పు వైపునకు
   3) దక్షిణం వైపునకు
   4) ఉత్తరం వైపునకు
6. సంగారెడ్డి, మహబూబ్‌నగర్ నల్లగొండ పట్టణాలు ఏ పీఠభూమిలో ఉన్నాయి?
   1) దిగువ తెలంగాణ పీఠభూమి
   2) ఎగువ తెలంగాణ పీఠభూమి
   3) పై రెండు 4) పైవేవీకాదు
7. భూ స్వరూపాలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం?
   1) పీఠభూములు ఎత్తయిన ప్రదేశాలు, ఉపరితలాలు విశాలంగా ఉంటాయి
   2) నదులు లోతైన, విశాలమైన లోయలను ఏర్పరుస్తాయి
   3) మైదానాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది
   4) పర్వతాలు స్వల్ప అసమాన ఎత్తు పల్లాలు కలిగి ఉంటాయి
8. ఎగువ తెలంగాణ పీఠభూమిలో లేని కొండలు గుర్తించండి?
   1) అనంతగిరి కొండలు
   2) రాఖీ కొండలు
   3) దేవర కొండలు
   4) కందికల్ కొండలు
9. కింది వాటిలో సరికానిది గుర్తించండి?
   ఎ) తెలంగాణ రాష్ట్రం పశ్చిమాన ఎగువ తెలంగాణ పీఠభూమి గలదు
   బి) గోదావరి, కృష్ణా నదులు దిగువ తెలంగాణ పీఠభూమి గుండా తూర్పునకు ప్రవహిస్తున్నాయి
   సి) తెలంగాణ రాష్ట్రంలో ప్రవహించే నదుల్లో కృష్ణానది ముఖ్యమైంది
   1) బి.సి సరైనవి 2) ఎ సరికాదు
   3) ఎ, బి, సి సరైనవి
   4) బి, సి సరైనవి కావు
10. ఒండ్రు మట్టితో ఏర్పడే త్రిభుజాకార ప్రాంతాలు?
   1) నదులు 2) డెల్టాలు
   3) త్రిభుజాలు
   4) ఒండ్రు భూములు
11. సంవత్సరం అంతా ఒకే విధమైన శీతోష్ణస్థితి ఉంటే అది...?
   1) సముద్ర ప్రభావ శీతోష్ణస్థితి
   2) ఖండంతర్గత శీతోష్ణస్థితి
   3) మధ్యధరా శీతోష్ణస్థితి
   4) పైవేవీకావు
12. ఒక రోజులో అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతను నమోదు చేయడానికి ఉపయోగించే ఉష్ణమాపకం?
   1) సిక్స్ గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణమాపకం
   2) సెల్సియస్ ఉష్ణమాపకం
   3) ఫారెన్ హీట్ ఉష్ణమాపకం
   4) పైవేవీకాదు
13. సాధారణంగా సంవత్సరమంతా శీతోష్ణస్థితులు ఒకే రకంగా ఉండే ప్రాంతం?
   1) ఢిల్లీ 2) లడఖ్
   3) హైదరాబాద్ 4) చెన్నై
14. బలం ద్వారా గెలవడం కంటే ధమ్మ (ధర్మం) ద్వారా గెలవడం మేలని నమ్మినవారు?
   1) శాంతమూలుడు
   2) వరహమిహిరుడు
   3) అశోకుడు 4) బింబిసారుడు
15. అధికారులు ఎలా పనిచేస్తున్నారనే అంశాన్ని సమాచారాన్ని రాజుకు అందించేవారు?
   1) వేగులు 2) దూతలు
   3) గవర్నర్లు 4) మహామాత్రులు
16. ప్రపంచ చరిత్రలో యుద్ధంలో విజయాన్ని పొంది యుద్ధానికి స్వస్తి పలికిన రాజు పరిపాలన ఏ సామ్రాజ్యానికి చెందింది?
   1) మౌర్య 2) మగధ
   3) శాతవాహనులు 4) 1, 2
17. మౌర్య సామ్రాజ్యంలో గల ప్రాదేశిక రాజధానుల్లో సరైనవి?
   1) నలంద, తక్షశిల, ఉజ్జయిని
   2) గయ, పాటలీపుత్ర, తక్షశిల
   3) తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి
   4) కశ్మీర్, పానిపట్టు, ఉజ్జయిని
18. మౌర్య సామ్రాజ్యంలో అంతర్భాగంగా లేనిది?
   ఎ) హిందూకుష్ పర్వతాలు
   బి) గంగా, యమున లోయలు
   సి) మాళ్వా పీఠభూములు
   డి) కృష్ణ, గోదావరి లోయ
   1) ఎ, బి 2) బి మాత్రమే
   3) సి, డి 4) ఎ, డి
19. జలస్తరం అంటే?
   1) భూమిలోని ఇసుక పొరల మధ్య చేరిన నీటి పొర
   2) భూమిలోని మట్టి పొరల మధ్య చేరిన నీటి పొర
   3) భూమిలోని గ్రానైట్ పొరల మధ్య చేరిన నీటి పొర
   4) భూమిలోని రాతి పొరల మధ్య చేరిన నీటి పొర
20. సముద్ర జల ఉపరితల ఉష్ణోగ్రత?
   1) -2 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 29 డిగ్రీల సెంటిగ్రేడ్ మధ్య స్థిరంగా ఉంటుంది
   2) -4 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 24 డిగ్రీల సెంటిగ్రేడ్ మధ్య స్థిరంగా ఉంటుంది
   3) -2 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 29 డిగ్రీల సెంటిగ్రేడ్ మధ్య మారుతుంది
   4) -4 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 24 డిగ్రీల సెంటిగ్రేడ్ మధ్య మారుతుంది

టెట్ డీఎస్సీ ప్రత్యేకం సోషల్

21. సరైన జతలను గుర్తించండి?
   ఎ) స్కాండినేవియన్ దేశాలు నార్వే, స్వీడన్
   బి) బ్రిటన్ ద్వీపకల్పం
   సి) హంగేరి – ఖండాంతర శీతోష్ణస్థితి
   డి) గ్రీస్– మధ్యధరా శీతోష్ణస్థితి
   ఇ) నెదర్లాండ్స్ – అట్లాంటిక్ తీరం
   ఎఫ్) ఆస్ట్రియా – ఉత్తర సముద్ర తీరం
   1) ఎ, సి, డి, ఇ 2) ఎ, డి, ఇ, బి
   3) ఎ, డి 4) పైవన్నీ
22. జతపరచండి.

1) నైలు నది	ఎ) ఉగాండా, టాంజానియా
2) కాంగో నది	బి) మధ్యధరా సముద్రం
3) జాంబేజీ నది	సి) అట్లాంటిక్ మహాసముద్రం
4) విక్టోరియా సరస్సు	డి) ఇథియోపియా, లైబీరియా
5) స్వతంత్ర దేశాలు	ఇ) హిందూ మహా సముద్రం

   1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
   2) 1-బి, 2-ఎ, 3-డి, 4-ఇ, 5-సి
   3) 1-ఇ, 2-డి, 3-బి, 4-సి, 5-ఎ
   4) 1-బి, 2-సి, 3-ఇ, 4-ఎ, 5-డి
23. ఓడల ద్వారా భారత్ తీరాన్ని చేరుకొని వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నది?
   1) గ్రీకు వ్యాపారులు
   2) రోమన్ వ్యాపారులు
   3) అరబ్ యాత్రికులు
   4) ఐరోపా వ్యాపారులు
24. కింది వాటిలో మన రాష్ట్రానికి సంబంధించి సరైనవి?
   1) తెలంగాణ ప్రాంతంలో 60 శాతం ప్రజలు అటవీ ఉత్పత్తులపై ఆధారపడ్డారు
   2) తెలంగాణలో ప్రజలు సేకరించే అటవీ ఉత్పత్తుల జాబితాలో 60 వస్తువులు ఉన్నాయి
   3) 40 శాతం అడవులు గిరిజనులు నివసిస్తున్న ప్రాంతంలో ఉన్నాయి
   4) 17 శాతం విస్తీర్ణంలో అటవీ చెట్లు ఉన్నాయి
25. ఎక్కువ వర్షపాతంలో పెరిగే అడవులు ఏ జిల్లాలో ఉన్నాయి?
   ఎ) ఆదిలాబాద్ బి) కుమ్రం భీమ్
   సి) మెదక్ డి) మంచిర్యాల
   1) ఎ 2) బి 3) ఎ, బి, డి 4) సి
26. సరికాని జతలు గుర్తించండి?
   1) పోడు వ్యవసాయం – కోలాంలు
   2) స్థిర వ్యవసాయం– సవరలు
   3) రక్షిత అడవులు – ప్రజలు వినియోగించలేరు
   4) రిజర్వు – అందరికీ అనుమతి ఉంది
   5) తెలంగాణలో 60 శాతం గిరిజనులు అడవుల్లో నివసిస్తున్నారు
   1) 1, 2, 5 2) 2, 3, 4
   3) 2, 4, 5 4) 1, 4, 5
27. నూతన జాతీయ ఖనిజ విధానాన్ని ప్రకటించిన సంవత్సరం?
   1) 1993 2) 1992
   3) 1952 4) 1953
28. గాజు, సిరామిక్ వస్తువుల తయారీకి ఉపయోగించే ముడి ఖనిజం?
   1) బెరైటీస్ 2) ఆస్బెస్టాస్
   3) క్రోమ్ 4) ఫెల్డ్ స్పార్
29. తెలంగాణలో ఏ తెగవారు నేటికి ఆహార సేకరణ ద్వారా జీవనాన్ని గడుపుతున్నారు?
   1) యానాదులు 2) చెంచులు
   3) సవరలు 4) 1, 2
30. బందిని అంటే?
   1) రంగులు చల్లడం
   2) రంగులు అద్దడం
   3) రంగును తీయడం 4) పైవేవీకావు
31. పోచంపల్లి చేనేత కార్మికులు, చీరల తయారీ దారులకు సంబంధించి సరికాని అంశం?
   1) పట్టుదారం, రంగులు, మొదలైనవి వీరే సొంతంగా ఉత్పత్తి చేస్తారు
   2) పోచంపల్లి చుట్టుపక్కల దాదాపు 10,000 కుటుంబాల వారు ఈ పని చేస్తున్నారు
   3) పోచంపల్లి చీరలకు ఇక్కత్ బ్రాండ్ ఉంది
   4) పోచంపల్లి చీరలకు మొట్టమొదటి పేటెంట్ హక్కు లభించింది
32. డిజిటల్ చెల్లింపు విధానాలు గురించి సరికానిది?
   ఎ) NEFT - National electronic fund transfer
   బి) UPI - unified payment internet
   సి) VPA - Virtual payment address
   డి) BHIM - Bharat interface for money
   1) ఎ 2) ఎ, బి 3) బి 4) సి, డి
33. 'అసెంబ్లీ లైన్' విధానాన్ని మొదటగా ప్రవేశ పెట్టిన పరిశ్రమ?
   1) వస్త్ర 2) ఆటోమొబైల్
   3) సాంకేతిక– ప్రసార 4) కంప్యూటర్
34. 'గాంధీజీ స్వరాజ్యం వస్తుంది. ఈ ప్రభుత్వానికి పన్నులు కట్టం' అని ప్రకటించి ప్రజలకు నాయకత్వం వహించినవారు?
   1) మదన్ మోహన్ మాలవీయ
   2) సి. రాజగోపాలచారి
   3) డి. గోపాల కృష్ణయ్య
   4) అసఫ్ అలీ
35. భారతదేశాన్ని అన్ని రకాల దాస్యం నుంచి, పోషణ నుంచి విముక్తి చేసే రాజ్యాంగం కోసం నేను కృషి చేస్తాను అని అన్నవారు?
   1) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
   2) డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్
   3) హృదయనాథ్ కుంజ్రూ
   4) మహాత్మాగాంధీ
36. మన దేశం గురించి ఏం చేయాలన్నా మనమే ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం' మన రాజ్యాంగ ప్రవేశికలో ఈ లక్షణాన్ని ప్రతిపాదించే ఒక పదం?
   1) ప్రజాస్వామ్య 2) సామ్యవాద
   3) లౌకిక 4) సర్వసత్తాక
37. భారత రాజ్యాంగాన్ని ఏ విధంగా వర్ణించారు?
   1) సామ్యవాద, లౌకిక, గణతంత్ర, సర్వసత్తాక, ప్రజాస్వామ్య
   2) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర
   3) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర
   4) లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర, సామ్యవాద, సర్వసత్తాక

సమాధానాలు

1-3	2-1	3-3	4-3
5-2	6-2	7-4	8-4
9-4	10-2	11-1	12-1
13-4	14-3	15-1	16-1
17-3	18-2	19-4	20-3
21-3	22-4	23-2	24-2
25-3	26-2	27-1	28-2
29-4	30-2	31-1	32-3
33-2	34-3	35-4	36-4
37-3			

ధరావత్ సైదులు నాయక్
సీనియర్ ఫ్యాకల్టీ,
ప్రభుత్వ బాలికల
కళాశాల, నల్లగొండ
9908569970